


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 5 పేజీలు


# శాసన మండలి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## - పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు







**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

: శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన(మిగతా 2లో)

### తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా విశాలమైన స్థలంలో

# కోర్టు భవనాల నిర్మాణానికి భూమి పూజ

## - హైకోర్టు జడ్జి లు శ్రీనివాస్ రావు, లక్ష్మీనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 22 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుల భవన నిర్మాణనికి శనివారం హైకోర్ట్ జడ్జిలు జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ అలిశెట్టి లక్ష్మి నారాయణ భూమి పూజ చేశారు. అనంతరం ఎల్లారెడ్డి మున్సిప్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధం గా విశాలమైన స్థలం కోర్టుకు ఉండడం చాలా ఆనందకరమైన విషయం (మిగతా 2లో)






### దళితులను, మహిళలను, మైనార్టీలను మరచిన

# ఆర్థిక మంత్రి నిర్మలమ్మ...

## - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మైనార్టీలు దళితులు మహిళలు తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని, కానీ బడ్జెట్‌లో మహిళల భద్రత ఊసెత్తలేదని అన్నారు. ఆంధ్ర, బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదు వారికి ఎందుకిచ్చారు. అని మేము అడగటం లేదు మాకు కూడా న్యాయం చేసి సమానంగా నిధులు ప్రకటించి వుంటే బాగుండేది ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణను మరోసారి విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ సంస్థలను కేటయించాలని ఎప్పటినుంచో అడుగుతున్నా ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించ లేదన్నారు. జిల్లాకో నవోదయ విద్యాలయం కేటయించాలన్న మా వినతిని పెడచెవినపెట్టారని ఆరోపించారు.అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్స్ ఉన్నాయి.. తెలంగాణ ఈ బడ్జెట్‌లో కూడా సైనిక్ స్కూల్‌కు నోచుకోలేదన్నారు.తెలంగాణలో బీజేపీ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి దక్కిందేమీ లేదన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీయాలి రాజ్యసభలో మా సభ్యులు తెలంగాణకు దక్కాల్సిన ప్రయోజనాలపై కేంద్రంపై పోరాడుతున్నారు.త్వరలో ఎన్నికలు జరిగే బీహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని ఆరోపించారు. ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదని, మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటారు.కానీ అన్ని రాష్ట్రాలను ఒకేలా చూడడం లేదని ఆరోపించారు. మధ్యతరగతి ప్రజలకు ఇన్‌కమ్ టాక్స్‌లో ఊరటనివ్వడాన్ని ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయానికి గతంతో పోలిస్తే కొంత తోడ్పాటు లభించిందని, అయినా ఇది (మిగతా 2లో)

### జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడి



**సూర్య కామారెడ్డి క్రైమ్**

జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు.18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయి స్తున్న వారిపై 06 కేసులు నమోదు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టినఆపరేషన్ స్మైల్ XI విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు (మిగతా 2లో)

### బిజెపి ప్రతిపాదించిన అభ్యర్థులకు 2లో ..

# మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి

## - కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పిలుపు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



# వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం

## - ఇంటర్ లింకేజీ ద్వారా నిరంతరాయ కరెంట్ - ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని ప్రకృతి వైపరీత్యాల సమయంలో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ ను ఏర్పాటు చేశామని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ నీల శ్రావణ్ కుమార్ తెలిపారు 33KV ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11KV సబ్ స్టేషన్ నుండి మరొక 33/11 KV సబ్ స్టేషన్ కు, అలాగే ఒక 33/11KV సబ్ స్టేషన్ నుండి మరొక 132/33KV సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33KV లైన్ నుండి



మరొక 33KV లైన్ కు మధ్య అనుసంధానం గా ఏర్పా టు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫర అంద చేయడం సులువుగా ఉంటుంది. దీని వలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు వీలు కలుగుతుందన్నారు. కామారెడ్డి సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి 138 Nos 33/11KV సబ్ స్టేషన్లలో 11 Nos 33 KV లైన్లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చేపట్టడం జరిగిందని ఇంకను 18 Nos 33/11కెవి సబ్ స్టేషన్లు మరియు 9 Nos 33KV లైన్లు లను గుర్తించి వాటిని ఏర్పాటు చేయుటకు తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తదనుగుణంగా 11KV ఇంటర్ లింకింగ్ లైన్ల వ్యవస్థపై కూడా దృష్టి సారించామని అవస రమైన లైన్ల ఏర్పాటు చేయడానికి కార్యాచరణ చేపట్టామని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించే దిశగా కృషి చేస్తున్నమని ఈ సంద ర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏఈలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండలం పరిధి వడ్యాట్, దోన్ పాల్, గాండ్లపేట్ గ్రామాల్లో శనివారం మండల పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఏఇఇ, గ్రిడ్ ఏఇఇ అధికారులు డ్రింకింగ్ వాటర్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గల వాటర్ ట్యాంకులను, మంచినీటి సరఫరా విధివిధానాలను పరిశీలించారు. వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్న త్రాగునీటి పైపులైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఆయా గ్రామాల కార్యదర్శులను వెంటబెట్టుకొని గ్రామంలో తిరుగుతూ త్రాగునీటి సరఫరా సమయపాలనపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో గల వాటర్ ట్యాంకులను కనీసం వారం రోజులకు ఒకసారి



బ్లీచింగ్ పౌడర్ తో శుద్ధి చేయాలని ఆదేశించారు. గ్రామంలో గల వాటర్ ట్యాంకులను పరిశీలించి, వాటి నాణ్యత పరిమాణాలను, చుట్టు పరిసరాలను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చూడాలన్నారు. అంతేకాకుండా మురికి కాలువల గుండా త్రాగునీటి పైప్ లైన్స్ వేసి ఉన్నట్లయితే వాటిని నిత్యం గమనించాలన్నారు. ఎందుకంటే ఎక్కడైనా పైప్ లైన్స్ లీకేజీలు ఉంటే ఆ ప్రాంతం నుండి మురికి నీరు పైపుల్లో చేరే అవకాశాలు ఉన్నాయన్నారు. దీంతో గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామంలో గల మురికి కాలువల్లో దోమల మందు కొట్టించాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు కచ్చితంగా శ్రద్ధ పెట్టి నిత్యం మానిటరింగ్ చేయాలన్నారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని, గ్రామంలో అంటు రోగాలకు తావివ్వకుండా చూడాలని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో అధికారుల వెంట గ్రామ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## వైభవంగా మార్కండేయ జయంతి

**- హాజరైన ఎమ్మెల్యే**

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో మార్కండేయ జయంతి సందర్భంగా శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఉత్సవమూర్తులను గ్రామంలో డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా మార్కండేయ ఆలయానికి తీసుకువచ్చి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మార్కండేయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాల్వాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆలయ ఆవరణలో భక్తుల కోసం షెడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యుడు రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, నాయకులు నరేందర్ రెడ్డి, విలాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఏక్ నాథ్, బాల్ లింగం, పద్మశాలి సంఘ సభ్యులు బత్తుల దేవేందర్, తుమ్మ సత్యనారాయణ, లక్ష్మణ్, రాజేందర్, రవి, గుంటుకు శంకర్, గుంటుకు రమేష్ పెద్ద ఎత్తున సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో జిల్లాకు మొండిచేయి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసినట్లు అలాగే జిల్లాకు కూడా మొండిచేయిచూపించారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబడ్జెట్ సవరణ కోసం ఎమ్మెల్యే మరియు బిజెపి జిల్లా నాయకత్వం ప్రయత్నించాలసిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు.బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు.ఇద్దరు ముఖ్య మంత్రులను ఓడించి బిజెపి పార్టీకి ఒక ఎమ్మెల్యే ని గెలిపించి ఇచ్చిన కామారెడ్డి నీ మాత్రం విస్మరించారని ఇది కామారెడ్డి ప్రజలను అవమానించడమేనని ఆయన అన్నారు.అలాగే మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని కామారెడ్డి ప్రజలకు అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల వద్ద నిర్మాణానికి నిధులు అత్యవసరమని గుర్తించాల్సి ఉండిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు, మోతి,రామ్, అరుణ్, నాయక్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించినఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**

సీనియర్ పాత్రికేయులు హిరమల్ల లక్ష్మీనారాయణ ఇటీవలే గుండె పోటుతో మరణించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం పరామర్శించడం జరిగింది.ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉండి నిస్వార్థంగా సేవ చేశాడని,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగోని సంతోష్, మదరి రాజేశ్వర్,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## భజన మండలి సామాగ్రి కొనుగోలుకు పలువురి విరాళాలు

**సూర్య-బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి హనుమాన్ భజన మండలి సభ్యుల సౌకర్యార్థం సామాగ్రి కొనుగోలుకు పలువురు విరాళాలు అందజేశారు. నల్ల సాయి రెడ్డి 15 వేల 116 రూపాయలు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి 12 వేల రూపాయలు,తక్కల నిరంజన్ రెడ్డి 12 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ భజన మండలి సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు కందడి బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సామల రాజేశ్వర్ రెడ్డి, సలహాదారు పైల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు నేటినుండీ సాయంత్రం స్నాక్స్ ప్రారంభం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో స్నాక్స్ ప్రారంభం బాల్కొండ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. స్కూళ్లలో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20వ తేదీ వరకు ఈ స్నాక్స్ అందించనున్నారు. అందుకు సంబంధించిన మెనూ కూడా డిసైడ్ చేశారు. సాయంత్రం వేళల్లో ఉడకబెట్టిన పెసర్లు, బొబ్బర్లు, మిల్లెట్ బిస్కెట్లు, పల్లి పట్టీ, శనగలు, ఆనియన్ పకోడీ అందించాలని ప్రభుత్వం విద్యాశాఖను ఆదేశించింది. ఈ స్నాక్స్ పథకం కింద ఒక్కో స్టూడెంట్‌కు రోజుకు రూ.15 చొప్పున ఖర్చు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు,మధ్యాన్న భోజనఏజెన్సీ రామచందర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్య వేధింపులతో మనస్తాపం చెంది ఆత్మహత్య

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలోని సుభాష్ నగర్‌కు చెందిన రావుల దమ్మయ్య (35) గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సుభాష్ నగర్ కు చెందిన దమ్మయ్యకు ఇద్దరు భార్యలు పెద్ద భార్య రావుల పోసాని, చిన్న భార్య రావుల సవిత. చిన్న భార్య సవిత ఆమె చెల్లెలు రామవ్వతో కలిసి ప్రతి చిన్న విషయానికి భర్తతో గొడవ పడుతూ మానసికంగా వేధించడంతో మనస్థాపన చెందిన భర్త శుక్రవారం రాత్రి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంటానని తన మోటార్ సైకిల్ పై బయలుదేరి బ్రిడ్జి పై చెప్పులు, బైకు ను వదిలేసి గోదావరిలోకి దూకాడు. రాత్రి సమయం కావడంతో శనివారం ఉదయం జాలర్లతో వెతికించగా దమ్మయ్య మృతదేహం దొరికిందని తెలిపారు. సోదరుడు మారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

## మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య నాగిరెడ్డి పేట**



నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం శనివా రం అధికారులతో కలిసి ఎంపీడీవో ప్రభాకర్ చారి శంకు స్థాపన చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఈ మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన శంకు స్థాపన జరిపారు. 5 లక్షల రూపాయలతో ఈ మోడల్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించనున్నారు. ఈ ఇంటి నమూనాను చూసి మండలంలోని ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులు ఈ ఇంటి నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించు కోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావు, హౌసింగ్ డీఈ సుభాష్,ఏఈ అశోక్, ఉపాధి హామీ ఏపీవో సాయిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

## - సిపిఐ డిమాండ్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా. ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల ఐదు నెలలు అవుతున్న చెల్లించలేని ఎల్లారెడ్డి గణేష్ ఏజెన్సీ మరియు బాన్సువాడ వీరభద్ర ఏజెన్సీల లపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు ధర్నా నిర్వహిస్తే కార్మికుల పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని సీనియర్ ఏఐటియుసి రాష్ట్ర నాయకులు మాజీ వి ఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది ఆయన కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము వారికి రావాల్సిన జనవరి నాటికి ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని వేతనాలు ఇవ్వమంటే పనిల నుండి తొలగిస్తామని కాంట్రాక్టర్లు బెదిరించడం జరుగుతుందని కార్మికులను తొలగిస్తే కలెక్టర్




ఆఫీసు ముందు రిలే దీక్షలు అన్ని ఆసుపత్రుల కార్మికులు పాల్గొంటారని ఆయన అన్నారు.ఇప్పటికైనా 60 ప్రకారం వేతనాలు 15600 ఇవ్వాలి కానీ కాంట్రాక్టర్ కార్మికులకు 11 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. మిగతా డబ్బులు 3 600 పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంపై చెల్లిస్తున్నామని చెప్పడం జరుగుతుంది అదనంగా వెయ్యి రూపాయలు కార్మికుల నుండి శ్రమదోపిడి చేస్తున్నారు. వీరి పైన చర్యలు తీసుకోకుండా కార్మికులపై ఆందోళన చేస్తే సస్పెండ్ చేయడం సరైనది కాదని కార్మికులకు ఐదు నెలల వేతనాలు లేక ఆస్పత్రి ముందు ఆందోళన చేయడం జరిగిందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించాలని ఆయన అన్నారు.కార్మికులు అద్దెకిరాయి కట్టలేక స్కూల్ ఫీజులు కిరాయి సామాన్లు లేక ఇతర సరుకులు లేక అప్పుల పాలై అప్పుల ఉబ్బిలం చిక్కుకున్నారని ఆయన అన్నారు. ధర్నా చేసిన కార్మికులను వెంటనే విధిలోకి తీసుకోవాలని అలాగే కార్మికులకు జిల్లాల వేతనాలు వెంటనే సెక్యూరిటీ గార్డ్ ఇతర కార్మికులకు ఐదు నెలల బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ పి బాలరాజు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాఘ మాసం మంచి రోజులు - మొగనున్న పెళ్లి బాజాలు

**సూర్య - మోపాల్**



ఫిబ్రవరి మాసం మొదలుకొని మే చివరి వరకు మాఘ మాసం మంచి రోజులు రావడంతో నూతన వదు వరుల పెండ్లి బాజాలు మొగనున్నాయి. ఎటు చూసిన పెండ్లి శుభకార్యాలు సందడి కనిపించనుంది. ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్, మే, నెలల్లో శుభకార్యాలు, గృహ ప్రవేశాలు పెద్ద సంఖ్యలో జరగనున్నాయి. ఇప్పటికే వదు, వరులను వెతకడం మొదలు పెట్టారు. కల్యాణ మండపాలు, ఫోటో, వీడియో షూటింగ్, బ్యాండు, పెండ్లి పందిళ్ళు, క్యాటరింగ్, బుకింగ్ చేసుకున్నారు. పురోహితులకు డిమాండ్ పెరగనుంది. వస్త్ర నగల దుకాణాలు కొనుగోలుదారులతో కళ కళ లాడడం ప్రారంభమైంది. మరో వైపు బంగారం ధర రోజు రోజు కు పెరుగుతుంది.

పెళ్లి మూర్తాలు:-

ఫిబ్రవరి: 2.7.13.14.16.20.22.23.

మార్చ్:2.7.13.14.15.16.

ఏప్రిల్:9.10.11.12.13.16.18.20.23.29.30.

మే: 1.7.8.9.10.11.14.15.16.17.18.21.22.24. 23.28.

## లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్య ంలో ఈనెల 7వ తేదీ శుక్రవారం హైదరాబాదులో నిర్వహించనున్న లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేయాలని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కర్రోళ్ల రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను వంతం చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్కు తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్టిగిని శంకర్, లక్ష్మణ్, జీవన్, బిక్షపతి, బాబు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మార్కండేయ జయంతి

**సూర్యభీమ్‌గల్**



పద్మశాలిలా కుల దైవం మార్కండేయ మహాముని జయంతి వేడుకలను పద్మశాలి సంఘం తర్ప2 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు మురళి, గంగాధర్, గోవింద్, పుండరీకం, భాస్కర్, గణపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో కామారెడ్డి జిల్లా విద్యార్థుల ప్రతిభ

**సూర్యకామారెడ్డి ప్రతినిధి**



హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటీలో ELTA ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో కామారెడ్డి జిల్లా విద్యార్థులు పలు విభాగాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారని %జూూూ% కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ తెలిపారు. ఆంగ్ల ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో కామారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సనా బేగం రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లో నిలిచింది. మోడల్ స్కూల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో టీజీఎంఎస్ సదాశివ నగర్ విద్యార్థినిలు ఆకుల సంజన, ఉపన్యాస పోటీలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీల్లో సంజన రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర %జూజు=% డైరెక్టర్ రమేశ్ విజేతలకు నగదు బహుమతితో సత్కరించినట్లు (%జూూూ%) ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్ కామారెడ్డి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి అనిల్ కుమార్, జె శ్రీనివాస్ యాదవ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్ పాఠశాలలో మోటివేషన్ క్లాసు నిర్వహణ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో ప్రముఖ మోటివేటర్ ఈరవత్రి మారుతి విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసు శనివారం రోజున నిర్వహించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో మీరు ముందుకు సాగాలని సూచిస్తూ మరియు ఇంట్లో తల్లిదండ్రులు అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని. పెద్దలకు గౌరవం ఇస్తూ మాట్లాడాలని మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏదైనా మనం సాధించాలంటే పాఠశాల నుంచి మొదలవుతుందని మరియు స్కూల్ నుంచి ఇంటికి వెళ్లాక మంచి బుక్స్ మరియు న్యూస్ పేపర్స్ లాంటివి చదువుతే ఎంతో జ్ఞానం వస్తుందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మోటివేషన్ క్లాసెస్ కోసం ఈరవత్రి మారుతి తన సొంత డబ్బులతో ఎక్కడికైనా ఏ స్కూల్ కైనా వచ్చి విద్యార్థులకు మంచి మోటివేషన్ క్లాసు ఇస్తున్నారు. చిట్టాపూర్ గ్రామంలో స్కూలుకు వచ్చినందుకు ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు ఈరవత్రి మారుతిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు గ్రామ నూతన కమిటీ ఎన్నిక..

**సూర్య బీర్కూర్**



మండల కేంద్రంలోని బరంగేడిగి గ్రామంలో శనివారం రోజు రాష్ట్ర కార్యదర్శి దొంగిలిగే శ్రీనివాస్ ఆదేశాల మేరకు నూతన కమిటీని మండల అధ్యక్షులు సాయి కృష్ణ పటేల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా రేంజర్ల అంబయ్య, ప్రధాన కార్యదర్శిగా నల్లి గోపి, కోశాధికారిగా గుర్ల సుభాష్, కార్యవర్గ సభ్యులుగా రేంజర్ల అంజయ్య, బస సాయిలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నల్లి లక్ష్మణ్ కు నియామక పత్రం అందజేసి అభినందించారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు...

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల పద్మశాలి సంఘం ఆరాధ్య దైవమైన మహా ముని శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కం డేయ మందిరంలో శనివారం ఉదయం అభిషేకములు, యజ్ఞము, జన్మదిన తొట్లే, లాలి పాటలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సత్రం ఏర్పాటు చేశారు. సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రధాన వీధుల గుండా స్వామి వారి ఊరేగింపును జరిపారు. సంఘ అధ్యక్షుడు లోకం నర్సయ్య మాట్లాడుతూ. భక్తి మార్గంలో మోక్షం లభిస్తుందని మార్కండేయుడు నిరూపించారని. ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఉంచాలని మృత్యుంజయుడైన భక్త మార్కండేయని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘ పెద్దలు మార్కండేయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి చేయూత..

**సూర్య- నవీపేట్**



మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో గల వివేకానంద గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కుర్చీలు టేబుల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నోళ్ల ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గత నాళేశ్వర్ పర్యటనలో భాగంగా గ్రామంలో వివేకానంద గ్రంథాలయానికి గది కొరతతో పాటు సామాగ్రి లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గది నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. సామాగ్రిని అందజేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డిని ఆదేశించగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కుర్చీలు, టేబుల్స్ ను అందజేయడం జరిగింది. అందుకు గ్రామం తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోతన్న, సంజీవ్, హన్మాండ్లు, సంపత్, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా మార్కండేయ జయంతిని నిర్వహించిన పద్మశాలీలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం స్థానిక మార్కండేయ మందిరంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఒక ట్రాక్టర్ను అలంకరించి మార్కండేయని చిత్ర పటం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పద్మశాలి మహిళలు,యువకులు, పెద్ద ఎత్తున కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తూ కళాశాలతో ఊరేగింపుతో గాంధీ చౌక్ మీదుగా నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అక్కడి నుండి పోలీస్ స్టేషన్ మీదుగా మళ్లీ మార్కండేయ మందిరానికి నృత్యాలతో డిజె సౌండ్ మధ్య చేరుకున్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మార్కండేయ జయంతిని అంగరంగ వైభవంగా పట్టణంలో నిర్వహించారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, పుర ప్రముఖులు షేర్ల ప్రభు లింగం, పద్మ శేఖర్,, షేర్ల సోమేశ్వర్, చింతల శంకర్ నేత,విద్య రవి,గుజ్జరీ శంకర్, శ్యామ్ డాక్టర్, రామానంద శీను, లక్ష్మీనారాయణ, శీను పట్టణ ప్రముఖులు మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

# అన్ని వర్గాల కార్మికులను కలుపుకొని ముందుకెళ్తా

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

మతోన్మాదులు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు దళితులు గిరిజనులను కలుపుకొని ప్రజా పోరాటాల ను నిర్మిస్తాం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నాలుగు రోజులు చర్చలు జరిపి మతోన్మాదులు పెట్టబడ్డదారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలని ప్రజా పోరాటాలు చేయాలని పార్టీ రాష్ట్ర మహాసభ నిర్ణయించడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగానే



కామారెడ్డి జిల్లాలో మతోన్మాదులు పెట్టుబడు దారుల నిర్ణయాలకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు దళితులు గిరిజనులు మైనార్టీలను కలుపుకొని మేధావులు విద్యార్థులతో ప్రజా పోరాటాలను నిర్మిస్తామన్నారు. ఆ దిశగా కామారెడ్డి జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీలో ఇప్పటికే పలు నిర్ణయాలు చేయడం జరిగింద న్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదం దేవుళ్ళ పేరా రాజకీయాలు చేసుడు మానుకోవాలని బిజెపికి దమ్ముంటే కులాలను రద్దుచేసి ఒకే కులం ఉండా విధంగా చర్యలు తీసుకోవాలన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని టిఆర్ఎస్ను విస్మరించి కాంగ్రెస్కు ఓటు వేసినప్పటికీ హామీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న మాదిరిగానే ఉన్నాయ్ అన్నారు. హామీల అమలు కోసం ఓట్లు వేసినా ప్రజలే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు మోతిరాం నాయక్ జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి

**- ఎంపీడీవో**

**సూర్య- బిక్కనూర్**



త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంకును 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించా లని, లీకేజీ సమస్యలు లేకుండా చూడాలని,రానున్న వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, గ్రామపం చా యతీ కార్యనిర్వాహణాధికారి గుడిసె బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు... మందుల పంపిణీ

**సూర్య బోధన్**




ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో జనవరి 26 న 55 సంవత్సరాలు పైబడిన వారందరికి రక్త పరీక్షలు చేయించారు. వారందరి రిపోర్టులు ఈ వారం వచ్చాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఖాజాపూర్లో ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్, మందుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరు వదిలి వివిధ ప్రాంతాలలో ఉద్యోగ వ్యాపారాలు చేస్తున్న వారందరు ఒక అసోసియేషన్గా ఏర్పాడి గ్రామంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించాలనే సంకల్పంతో అసోసియేషన్ ఏర్పాటు చేసారు. కార్యక్రమం విజయవంతంగా పూర్తి అవ్వటానికి అన్ని రకాలుగా సహకారాలు అందించిన డిఎం అండ్ హెచ్వో డాక్టర్ రాజశ్రీకి, డిప్యూటి డిఎం అండ్ హెచ్వో డాక్టర్ సమత కి, డాక్టర్లు అలీం, సాయి కుమార్, రాజ్ కుమార్, జయ ప్రకాష్ కి పబ్లిక్ హెల్త్ నర్సు ఇందిర, హెల్త్ సూపర్వైజర్ సాయికుమారి, ఏఎన్ఎంలు గంగామణి, ఫార్మసిస్ట్ రమణ, ఎంఎల్హెచ్ పిఎస్ శేఖర్, పవన్, శిల్ప మరియు ఆశాస్ సుధ, అనురాధ, గోదావరి గారందరికి ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## మద్యం మత్తులో యువత చెడుదారి

**- ఆత్మహత్యలకు కారణం అవుతున్న బెల్టుషాపులు**

**- బెల్ట్ షాపులు నడపకుండా చర్యలు తీసుకోండి**

**- ఏఎస్సైకి పరుమల్ల గ్రామస్తుల ఫిర్యాదు**

**సూర్య,లింగంపేట్**



మద్యం మత్తులో యువత చెడుదారిలో పయనిస్తూ,ప్రజలు ఆత్మత్యాలకు పాల్పడుతు ఆర్థికంగా నష్టపోతు కుటుబాలు వీధిన పడుతున్నాయని పరుమళ్ళ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మా గ్రామంలో బెల్ట్ షాపులు నడపకుండా చర్యలు తీసుకోవాలని లింగంపేట్ మండలంలోని పరుమల్ల గ్రామస్తులు శనివారం లింగంపేట ఏఎస్సై ప్రకాష్ నాయక్ కు ఫిర్యాదు చేశారు.మా గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మడం వలన యువత,విద్యార్థులు ప్రజలు త్రాగుడుకు బానిసై గొడవలు పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు.మద్యం త్రాగడం వలన పనులకు వెళ్లకుండా ఆర్థికంగ నష్టం ఏర్పడి పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపులు నడపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆత్మహత్యలకు,గొడవలకు బెల్ట్ షాపులె కారణమన్నారు.



## నిర్లక్ష్యం వహిస్తే చావు డప్పు తప్పదు....

**సూర్య బోధన్**

బోధన్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనకు సంబంధించిన గోడ ప్రతులను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు వెంటనే అమలు చేయాలని ఈనెల 7 న తేదీన హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ పై లక్ష డప్పులు మహా ప్రదర్శన జరగబోతుం దన్నారు. ఈ ప్రదర్శన మేము ఆవేదనతో మాకు జరుగుతున్న అన్యాయంపై నిర్వహిస్తున్న పోరాటమని అన్నారు. ఈ మహా ప్రదర్శనలో ఎలాంటి సంఘటనలు జరిగిన పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ప్రదర్శన నిర్వహించక ముందే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణను అమలు చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం జరగబోయే మహా ప్రదర్శనలను కాంగ్రెస్ ప్రభుత్వానికి చావు డప్పు తప్పదని తెలుపుతున్నామన్నారు. సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణపై తీర్పుచ్చిన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాల అందరూ ఈ నెల 7న జరగబోయే లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శనకు హైదరాబాద్కు ఇప్పటినుండే వాహనాలు సమకూర్చుకొని అందరూ డప్పులతో తరలిరావాలని పిలుపునిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్ గారి భూమయ్య మాదిగ, బోధన్ మండల కో ఇన్చార్జి తాడెం అబయ్య మాదిగ, సాలూరు మండల అధ్యక్షుడు బూరే శంకర్ మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి మాదిగ, కార్యదర్శి కుమార్ మాదిగ, అద్దంకి లింగయ్య మాదిగ, రమేష్, శంకర్, బాలు, గోపి, శేషు, బాబు ష, తదితరులు పాల్గొన్నారు.

## సిడిసి చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు.

**- నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్**

**సూర్య నాగిరెడ్డి పేట్**



సీడీసీ చైర్మన్ గా నూతన నియమింపబడ్డ ఎండీ ఇర్షాద్ ను శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్ మర్యాదప ూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓ మంచి నాయకుడికి సిడిసి చైర్మన్గా నియమించినందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**సూర్య మాక్లూర్**

మండలంలోని ముత్యంపల్లి గ్రామానికీ చెందిన రాజగల్లు నర్సుబాయి (69)గత నెల 27 వ,తేదీన ఇంటి ముందు కట్టెల పొయ్యి మీద వేడి నీళ్లు కస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడం జరిగింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సయ్య తెలిపారు.

## రాజంపేటలో మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్ర ంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం మార్కం డేయ ఆలయంలో మార్కండేయ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించి, భక్తులందరికీ ఆధ్యాత్మిక సేవలు అందించారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా పద్మశాలీలు ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తులు, పద్మశాలి సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా అన్నదానం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రానికి చెందిన బల్ల ఆంజనేయులు (అనిల్ ) శనివారం పుట్టినరోజు సందర్భంగా రాజంపేట మండల కేంద్రం లో అన్నదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆంజనేయులు ఎన్నో సేవలు చేస్తున్నందుకు ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను తెలిపారు.

## జగదంబా దేవి సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

**సూర్య నాగిరెడ్డి పేట్**



మండలంలోని బ్గెం చెరువు తండా గ్రామంలో శుక్రవారం జగదంబా దేవి,సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం గ్రామ పురోహితులు ఋగ్వేద పండితులు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రెండవ రోజు రోజు గణపతి పూజ పుణ్యాహవాచనము,వరుణ పూజ మగేల ప్రవేశం,నవగ్రహ మండపం,వాస్తు మండపం, యోగాని మండల, క్షేత్రపాల మండల,సర్వతోభద్ర మండల, దేవతా స్థాపన అగ్ని ప్రతిష్ట,అవవాహిత దేవత హొమాలు, జలాధివాసం పూజ,మహా మంగళహారతి, అన్నప్రసాదన వితరణ వేద పండితులు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను తండా వసులు భక్తిశ్రద్ధలతో మూడు రోజుల పాటు కొనసాగే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శనివారం జగదంబా దేవి సేవలాల్ మహారాజ్ మహొత్సవంలో మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, యువకులు,గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధతో దేవతలను వేడుకున్నారు.

## బంగారం కొనగలమా సామాన్యునికి అందనంత ఎత్తుల్లో పసిడి

**- బంగారం తులానికి 85 వేలు**

**సూర్య,లింగంపేట్**



బంగారం ధర పెరుగుతుండడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.శుభ ముహూర్తాలు దగ్గర పడుతుండడంతో పెళ్లిళ్లు చేసే పేద,మధ్య తరగతి కుటుంబాల గుండెల్లో గుబులు చేరుకుంది.రోజు రోజుకి బంగారం ధర పెరుగుతూ సామాన్యునికి అందని ఎత్తులు పసిడి పరుగులు పెడుతుంది.ఇప్పటివరకు ఎప్పుడు పెరగని విధంగా శనివారం నాటికి 24 క్యారెట్ల బంగారం ధర 85 వేలు చేరుకుంది.కేంద్రం బడ్జెట్ తో పసిడి ప్రియులకు బంగారం ధర పెరుగుతుందా లేక తగ్గే అవకాశాలు ఉన్నాయ అనే కోణంలో అయోమయంలో ప్రజలు సతమత మవుతున్నారు.